మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 89 | ఆదివారం 16 మార్చి 2025 | శనివారం 29 మార్చి 2025 | వెల : 2-00





# ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

**47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటన**

**47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ**

**37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ కేటాయింపు**

స్వర్ణసాగరం విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. - మిగతా3లో



# మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



స్వర్ణసాగరం తాడేపల్లి

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అదికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు - మిగతా3లో




# ప్రపంచం చూపు భారత్ వైపే

- ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీని మార్చుతాం
- ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది
- ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'.
- సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు.
- అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం

**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు**



స్వర్ణసాగరం చెన్నై

ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో - మిగతా3లో



# పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

- నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంకు వివరించిన సిఎస్ విజయానంద్
- సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పన
- 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యం
- రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు



స్వర్ణసాగరం విజయవాడ

రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు - సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని - మిగతా3లో

# కేంద్రం సంచలనం.. ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు

- మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు
- ఆదాయపు పన్ను బిల్లు - 2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి
- క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది




# కేంద్రం సంచలనం..
# ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.
గురువారం లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

ఈ బిల్లును ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందంటే..?


ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్ కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు. ఈ నూతన బిల్లు ద్వారా అధికారులు ఏమి యాక్సెస్ చేయవచ్చునంటే..

కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.



# కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక




అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

## జస్టిస్ వర్మ బదిలీని నోటిఫై చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ:** పెద్ద ఎత్తున తన నివాసంలో నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం



**ఢిల్లీ :** మయన్మార్‌ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది. భూకంపం ధాటికి భవనాలు ఊగాయి. బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి. ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు. నేల మట్టమైన భవనాల కింద వేలాది మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ భూకంపంతో వేలాది భారీ నిర్మాణాలు నేల మట్టమయ్యాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్‌లో వరుసగా స్వల్ప వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 7.7,6.4 భూకంప తీవ్రత నమోదైంది. ఆ భూకంపంపై ప్రధాని మోదీ ద్రిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూకంపం ప్రభావం నేపథ్యంలో మయన్మార్, థాయిలాండ్ దేశాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతుంది. అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.

భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం

మయన్మార్ వాయువ్య భాగమైన సాగైంగ్‌కు 16కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మయన్మార్‌లో గతంలో కూడా సాగైంగ్‌కు భూకంపాలు సంభవించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా అదే ప్రాంతంలో భూకంపం రావడం గమనార్హం.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25% సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు. టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

# బాబోయ్ "బాలిరెడ్డిపాళెం"

### సచివాలయ ఉద్యోగులపై మితిమీరుతున్న ప్రైవేటు వ్యక్తుల జోక్యం
### నిత్యం కార్యాలయంలో తిష్ట
### మద్యం మత్తులో ఓ వ్యక్తి వీరంగం
### సచివాలయ ఉద్యోగులపై బూతుల వర్షం
### ఇలాగైతే ఉద్యోగం చేయలేం సచివాలయ ఉద్యోగుల ఆవేదన




ఓవైపు రాజకీయ ఒత్తిళ్ల.. మరోవైపు బూతుల దూషణల మధ్య నలుగుతూ, బాలిరెడ్డిపాలెం సచివాలయ ఉద్యోగులు మానసికంగా మనోవేదనకు గురవుతున్నారు. "బాబోయ్ బాలిరెడ్డిపాళెం" లో విధులా.. అంటూ భయ భ్రాంతులకు గురవుతున్నారు.

**వాకాడు స్వర్ణసాగరం, మార్చి 28**

ప్రశాంతంగా ఉన్న బాలిరెడ్డిపాలెం సచివాలయం గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీ నేతలమంటూ కొందరు చోటా వ్యక్తులు సచివాలయ ఉద్యోగులపై మితిమీరని పెత్తనం చలాయిస్తున్నారు. నిత్యం ఉద్యోగుల కంటే ముందుగా సచివాలయానికి వచ్చి తిష్ట వేసుకుని కూర్చుంటున్నారు. వాళ్లకు నచ్చిన పని చేయాలని ఉద్యోగులను ఒత్తిళ్లకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఉద్యోగులను ఏక వచనంతో పేర్లు పెట్టి పిలవడం ఇక్కడ పరిపాటిగా మారింది. తాము చెప్పిన పని చేయకున్నా, తమ మాట వినకున్నా, ఆయా ఉద్యోగులను మరో పార్టీకి చెందిన వ్యక్తులుగా చిత్రీకరించి ప్రస్తుత అధికార ప్రజా ప్రతినిధులకు చెప్పి సచివాలయ ఉద్యోగులను మందలిస్తున్నారు. ఇటీవల మరికొందరు చోటా నేతలు సచివాలయ ఉద్యోగులను వారి ఇళ్లకు పిలిపించుకునిమరి తమకు నచ్చినట్లు నడుచుకోకపోతే పనిష్మెంట్‌గా సుదూర ప్రాంతాలకు బదిలీ చేయిస్తామని బెదిరించి, తిట్ల దండకాలతో వేదనకు గురి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా శుక్రవారం అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సచివాలయంలోకి ప్రవేశించి మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. సచివాలయంలో అందరి ముందు సిగరెట్ తాగుతూ, ఉద్యోగులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, ఉద్యోగుల కుర్చీలను కాలుతో తన్నుతూ నానా బీభత్సం చేసాడు. ఉద్యోగులు ఎంత చెబుతున్న వినిపించుకోలేదు. ఈ విషయంపై స్థానిక పంచాయతీ సెక్రెటరీ రమేష్‌ను వివరణ కోరగా ఓ వ్యక్తి మద్యం మత్తులో సచివాలయంలో గొడవ చేసింది వాస్తవమేనని, తరచూ రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేకపోతున్నామని త్వరలో ఉద్యోగులమంతా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ను కలిసి ఇక్కడ జరిగే వాస్తవ పరిస్థితులను వివరిస్తామని చెప్పారు.

# ప్రపంచం చూపు ఇక భారత్ వైపే



-మొదటిపేజీ తరువాయి

అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

'1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ**

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటింది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షిణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

**ఎనర్జీ రంగంలో ఏపీ ముందు**

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

**ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి**

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది.' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పిఠాపురం



**కాకినాడ :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కళ్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటే పవన్ కళ్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కళ్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కళ్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కళ్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవడం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు

పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామమన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామమన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఊటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి, ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి %ఁ% ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ తో జీవీ ద్వారా 6,000 ఎం.డబ్ల్యూ సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు, ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది.ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి ?నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి, వ్యయ-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు)?కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. ఈ సమావేశంలో సిఎండి ఎపి ఇపిడిసిఎల్ ఐ పృధ్వీతేజ్, సిఎండి ఎస్పిడిసిఎల్ కె.సంతోషరావు, సిఎండి సిపిడిసిఎల్ ఎకెవి భాస్కర్ లతో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్ను భరద్వాజ్, శిరీష్ సాంఖే, సుశ్రుత్ హెల్వాత్కర్, దీపక్ బవారీ,రోన్ని ఖన్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

-మొదటిపేజీ తరువాయి

ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. లిడవిలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

-మొదటిపేజీ తరువాయి

ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## ఇలా అయితే ఎలా.. తమ్ముళ్ల మధనం

**విజయవాడ :** నాటి ప్రభుత్వంలో వైఎస్ జగన్ నా ఎస్.సిలు, నా బీసీలు, నాఎస్టీలంటూ ప్రతి చోట నినాదాలు చేసేవారు. పేదరికంతో సంబంధం లేకుండా జగన్ నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మిగిలిన వర్గాలు దూరమయ్యాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంతో పాటు అగ్రకులాలన్నీ దూరం కాగా, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలన్నవారు కూడా జగన్ కు చేరువ కాలేదు. ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకుని పోతూ, పేదరికంలో కులాలు, మతాలు చూడకుండా ఉండాలన్నది అందరి ఆలోచన. అలా చేయకపోబట్టే జగన్ తాను ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా గెలుపును అందుకోలేకపోయారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా అదే తరహా రాజకీయాలు చేయడమేంటని టీడీపీలోని సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలు కూడా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టులు పెడుతున్నారంటే అందుకు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. లేకుంటే జగన్ కు పట్టిన గతే టీడీపీకి కూడా పడుతుందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ ఇలా కనపడుతుంది. "చంద్రబాబు చేసే పనులు ఇట్లాగే ఉంటాయి పవర్ హ్యాండ్ లూమ్ కి ఉచిత విద్యుత్ ఇవ్వచ్చు. కానీ చం నేతన్న ఇళ్లకు కూడా ఉచితంగా విద్యుత్తు ఇస్తానంటున్నారు. వాళ్ల ఓట్లు ఒక నాలుగు లక్షలు ఉంటాయి వీళ్ళకిస్తే మిగతా బీసీ కులాలు కోటి పైన ఓట్లు పోగొట్టుకుంటారు. హ్యూమన్ సైకాలజీ చదివి రాజకీయాల్లోకి రావాలి. ఆ వర్గం నాలుగు ఐదు లక్షలు ఓట్లలో మనకు ఒక 65% పడి ఉంటే జగన్ కు 35% పడి ఉంటాయి . చంద్రబాబు ఇప్పుడు ఉచిత విద్యుత్ ఇస్తానంటున్నాడు. ఇళ్ళకి ఆయన ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఒక ఫైవ్ పర్సెంట్ మారుతాయి అంటే ఒక 25 వేల ఓట్లు మారుతాయి కానీ 30 నుంచి 40 లక్షల కోట్లు యాంటీ అవుతాయి. ఈ చిన్న లాజిక్ మర్చిపోతే ఎట్లా?" అని ప్రశ్నించారు. "మా ఊళ్లో కరుడుగట్టిన వైసిపి వాడికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారు. అతనికి పని చేసి పెట్టారని 100 మంది కార్యకర్తలు యాంటీ అయిపోయారు" అంటూ పోస్టు వైరల్ గా మారింది.

## సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డిలకు ముందస్తు బెయిల్

**విజయవాడ :** సజ్జల రామకృష్ణారెడ్డి,ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిల్ పొందారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవల పోసాని కృష్ణమురళిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పోలీసులకు తను మాట్లాడిన మాటలు, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై ఉపయోగించిన భాష అంతా సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి ప్రోద్భలం వల్లనే మాట్లాడానని నేరం అంగీకరిస్తూ వాంగ్మూలం ఇచ్చారు. దీంతో తమనూ అరెస్టు చేసే అవకాశం ఉందని భావించి వీరిద్దరూ కోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. వారి పిటిషన్ ను విచారించిన హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని వారు కోర్టులో వాదించారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్పు ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు దృష్టికితీసుకెవెళ్లారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోర్టులో కోరారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# హత్యా ప్రయత్నం కేసులో నిందితుడు ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ అరెస్టు.

సత్యవేడు స్వర్ణ సాగరం మార్చి 28

వాహనంతో ఢీ కొట్టి చంపడానికి ప్రయత్నించిన కేసులో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కన్నవరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తేరువాయి భాస్కర్(44)ను స్థానిక పోలీస్ అధికారులు గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.ఇందుకు సంబంధించి శుక్రవారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ మురళి నాయుడు కేసు వివరాలను మీడియా సమావేశంలో వివరించారు.సత్యవేడు పట్టణం ఉలవ చేను క్రీడాకారుడు పవన్ కబాడీ ఆడడానికి తరచూ నాగలాపురం మండలం బీరకుప్పం గ్రామానికి వెళ్తున్న నేపథ్యంలో కన్నవరం హరిజనవాడ సంధ్య కుమార్తె సుమిత్ర తో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది అన్నారు.గడచిన మూడేళ్లుగా వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగుతుందన్నారు.అయితే పవన్ సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు రాయగా,అదే సమయంలో సుమిత్ర కూడా నాగలాపురం అక్షర జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షలు రాసి ఇండ్ల వద్ద ఉన్నారన్నారు.పవన్ సుమిత్రను కలుసుకోవడానికి కన్నవరం హరిజనవాడకు వెళ్లడం షరా మామూలుగా మారింది అన్నారు.ఇదే సందర్భంలో కన్నవరం హరిజనవాడకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ కూడా సుమిత్ర తల్లి సంధ్యతో మూడేళ్లుగా అత్యంత సన్నిహితంగా ఉంటున్నారన్నారు.దీంతో సంధ్య మాట విని సుమిత్రను ప్రేమించవద్దని,పరువు తీయవద్దని కన్నవరం వస్తే చంపేస్తానంటూ ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పవన్ హెచ్చరిస్తూ బెదిరించడం జరిగింది అన్నారు. అయితే ఈ విషయాన్ని పవన్ సుమిత్రకు చెప్పారన్నారు.

పైగా తమ ప్రేమ వ్యవహారంలో భాస్కర్ ఎలా జోక్యం చేసుకుంటారో అంటూ గట్టిగా బుద్ధి చెప్పాలని సుమిత్ర కోరడంతో పవన్ కక్ష పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలోనే సత్యవేడులో నివాసం ఉంటున్న స్నేహితుడు భరత్, బీరకుప్పం హరిజనవాడలో నివాసముంటున్న కబడ్డీ ప్లేయర్స్ సారధి,ఉదయ్లకు చెప్పి ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ని బెదిరించాలని నిర్ణయించారన్నారు.ఇందులో భాగంగానే మార్చి 24వ తేదీన పవన్ తన స్నేహితుడైన భరత్ తో కలిసి ద్విచక్ర వాహనంపై బీర కుప్పం గ్రామానికి వెళ్లారన్నారు.అక్కడ కబడ్డీ ప్లేయర్స్ సారధి, ఉదయ్లను కలిసి భాస్కర్ ను బెదిరించాలని మాట్లాడుకున్నారన్నారు.అంతట



పవన్ భాస్కర్కు ఫోన్ చేసి నువ్వు ఏమన్నా సుమిత్ర బంధువా దీనిపై కన్నవరం వచ్చి మాట్లాడుతామన్నారు.అదే సమయంలో మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ముగ్గురు స్నేహితులతో కలిసి వచ్చి భాస్కర్తో గొడవకు దిగారన్నారు.పవన్ను బూతు మాటలతో భాస్కర్ తిట్టడంతో నలుగురు రెచ్చిపోయారు.ఈ క్రమంలో నలుగురు కలిసి భాస్కర్ను కొట్టారన్నారు.అయితే ఇది తట్టుకోలేని ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ప్రతీకారంగా పవన్ను మట్టు పెట్టాలని నిర్ణయించుకున్నారన్నారు.మార్చి 24వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ అశోక్ లైలాండ్ లగేజ్ వ్యాన్ నడుపుతూ సత్యవేడు నుంచి కన్నవరం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో ఏయంపురం గ్రామానికి సమీపంలో నాగసుబ్బమ్మ భూమి వద్ద పవన్ ముగ్గురు స్నేహితులతో కలిసి స్కూటీపై ఎదురుగా రావడం గమనించారన్నారు.దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ కోపోద్రిక్తుడై ఎలాగైనా చంపేయాలి అన్న ఉద్దేశంతో వాహనం స్పీడ్ పెంచి స్కూటీని ఢీ కొట్టారన్నారు.భాస్కర్ నడిపిన వాహనము నాగభూషణమ్మ భూమిలోకి దూసుకుపోయి ఆగిందన్నారు.దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ వాహనం నుంచి కింద దిగి చూడగా పవన్తో పాటు మిగిలిన ముగ్గురు స్నేహితులు తీవ్రంగా గాయపడి కింద పడడంతో ఇది గమనించిన భాస్కర్ వాహనం విడిచిపెట్టి పరారయ్యారన్నారు.దీనిపై బాధితుడు పవన్ను ఫిర్యాదు చేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పై హత్యాప్రయత్నం కేసు నమోదు చేసినట్టు ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు పేర్కొన్నారు.ఈ కేసును వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున దర్యాప్తు జరపడంతో నిందితుడు భాస్కర్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు.కాగా ఇదే కేసు సంబంధించి తమకు న్యాయం చేయాలంటూ బాధిత వర్గాలు కొందరు సర్కిల్స్ ఇన్స్పెక్టర్ మురళిని కలిశారు.అయితే చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని బాధిత వర్గాలకు తప్పకుండా న్యాయం జరుగుతుంది అన్నారు.ఈ సమావేశంలో నాగలాపురం ఎస్ఐ సునీల్ తదితరులు ఉన్నారు.

# పాస్టర్. ప్రవీణ్ పగడాల మరణము అనుమానాస్పదమే

## ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలి - కె. పి. లూథర్ బాబు

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 28

పాస్టర్. ప్రవీణ్ పగడాల మరణము అనుమానాస్పదమే అని, ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూడాలని పరిశుద్ధ లూకా లూథరన్ సంఘపు పాస్టర్ రెవ. కె.పి. లూథర్ బాబు రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పరిశుద్ధ లూకా లూథరన్ సంఘపు వారు శుక్రవారం పాస్టర్. ప్రవీణ్ పగడాల మరణమును దుఃఖిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. పి. లూథర్ బాబు మాట్లాడుతూ పాస్టర్. ప్రవీణ్ పగడాల మరణమును రోడ్డు ప్రమాదం లాగా అనిపించడం లేదని, ఎవరో కుట్రపడి హత్య చేసినట్లుగా అనుమానాలు ఉన్నాయని అన్నారు. కావున అనుమానస్పద మరణంగా ఎఫ్ ఐ ఆర్ చేయ బడిన ఆ కేసును సత్వరమే సమగ్ర విచారణ జరిగించ వలెనని ప్రభుత్వమును కోరుతున్నామని తెలిపారు. ఒక మంచి ప్రపంచ ప్రఖ్యాతిగా ంచిన మానవతావాది, సామా జిక స్పృహ కలిగి అనేక మంది అనాధులకు, పేదలకు ఒంటరి మహిళలకు, అండగా నిలచి ఇంత మందిని ఆదుకున్న గొప్ప మహనీయుడు పాస్టర్. ప్రవీణ్ పగడాల అని తెలిపారు. క్రైస్తవ బోధకులలో అగ్రగామిగా నిలచి, అనేకుల ధర్మ సందేహాలను లేఖనాల ఆధారముగా జవాబు ఇచ్చి, నిర్మొహమాటముగా ధైర్యముగా అనేక మత డిబేట్స్ లలో పాల్గొని ధీరులుగా నిలచిన వానిగా గుర్తిస్తూ ఆయన మరణమునకు ఎంతగానో దుఃఖిస్తు పాస్టర్ ప్రవీణ్ కు ఘన నివాలులుగా ఈ శాంతియుత ర్యాలీని నిర్వహిస్తున్నా మన్నారు. క్రైస్తవ దృక్పథంలో 21 వతశాబ్దపు హతసాక్షిగా పాస్టర్. ప్రవీణ్ గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిశుద్ధ లూకా లూథరన్ సంఘపు పి.సి.సి. అధ్యక్షుడు కె. యేసురత్నం, వైస్ ప్రెసిడెంట్ కె.పి. సతీష్ జయకర్, సెక్రటరి. నిర్మల చార్లస్, కోశాధికారి కె. పుష్పాంజలి, కౌన్సిల్ మెంబర్లు, అడ్మినిస్ట్రేషన్ మెంబర్లు, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే చొరవతో మిస్సయిన యువతి స్నేహ కేసును ఛేదించిన పోలీసులు

## తప్పిపోయిన యువతి స్నేహ ను తల్లిదండ్రులకు అప్పగించడంతో కృతజ్ఞతలు తెలిపిన జనసేన థామస్, అమ్మాయి పేరెంట్స్



స్వర్ణ సాగరం కె విబిపురం:

సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని పాండూరుకు చెందిన మహారాల. స్నేహ గత రెండు రోజుల క్రితం కనబడకపోవడంతో తల్లడిల్లిన తల్లిదండ్రులు మనోవేదను గుర్తించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం జిల్లా ఎస్పీని కలిసి మిస్సింగ్ కేసును వెంటనే సేదించాలని కోరారు. దీంతో ప్రత్యేక బృందాల ద్వారా విచారణను పోలీసులు చేపట్టారు. ఎట్టకేలకు శుక్రవారం తిరుపతి శ్రీనివాస కాంప్లెక్స్ వద్ద అమ్మాయి ఉన్నట్లు సమాచారం అందుకున్న తల్లిదండ్రులు స్నేహను కలుసుకున్నారు. ఎమ్మెల్యే గారి చొరవతో ఎస్పీ వారి బృందంతో దర్యాప్తుని వేగవంతంగా నిర్వహించడంతోనే మా అమ్మాయి దక్కిందని ఇందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తల్లిదండ్రులతో పాటు కే వి బి పురం మండల జనసేన అధ్యక్షుడు థామస్ ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే చేసిన మేలు జీవితాంతం గుర్తుంచుకుంటామని వారు వివరించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ చేయాలి




## క్రైస్తవుల కొవ్వొత్తుల ర్యాలీ

స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 28

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.తొలుత ఇది యాక్సిడెంట్ అన్నట్లుగా ప్రచారం జరిగినప్పటికీ.. ఇది ప్రమాదం మాత్రం కాదని,దీనిపై పలు అనుమానాలున్నాయని క్రైస్తవ సంఘాలు ఆరోపిస్తున్నాయి.శుక్రవారం డోర్నకల్ పట్టణ కేంద్రంలో అన్ని క్రైస్తవ సంఘాల సేవకులు,విశ్వాసులు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ జరిపారు.వి వాంట్ జస్టిస్ నినాదాలతో మార్మోగింది.అనంతరం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.వివిధ సంఘాల సేవకులు,విశ్వాసులు తదితరులున్నారు.

# త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 28.

త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ ను స్థానిక తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజాత చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందు జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ (త్రైతశకం-47) లను తహసిల్దార్ ద్వారకానాథ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్ లను పోలిసు స్టేషన్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సుజాతకి, చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్టు సిబ్బందికి వితరణ చేయడం జరిగింది. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని అన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటీ అధ్యక్షుడు , సభ్యులు చింత సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు , చామంతి, సుమలత లు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై అవగాహన సదస్సు




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 28

బంగారుపాళ్యం మండల పరిధిలోని కరిడివారిపల్లి గ్రామంలో బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాల గురించి గ్రామంలోని మహిళలు యువతులకు అవగహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా చిత్తూరు ఫస్ట్ ఏడిఎం జడ్జి మాధవి మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న పిల్లలపై జరిగే లైంగిక దాడులు వాటి చట్టాలు గురించి ఆత్మ రక్షణ కోసం ఎలా నడుచుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో కరిడివారిపల్లి గ్రామంలోని మహిళలు యువతులు విద్యార్థులు పాల్గొన్నారు

# నేడు టిడిపి ఆవిర్భావ దినోత్సవంనకు తరలిరండి



అమరాపురంస్వర్ణ సాగరం మార్చి 28

అమరాపురం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ గణేష్ తెలిపారు.అలాగే ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగు దేశం జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు , మరియు ఎంపిటీసీలు, మాజీ ఎంపిటీసీలు, జడ్పిటిసి, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు ,మండలంలోని తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి మిటీ సభ్యులు, బూత్ , క్లస్టర్ , యూనిట్ ఇన్చార్జిలు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. అందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పేర్కొన్నారు .

# తమిళనాడుకు పరవళ్ళు తొక్కుతున్న గంగ.

## పుష్పాలు వెదజల్లి నీటిని విడుదల చేసిన అధికారులు

సత్యవేడు స్వర్ణ సాగరం మార్చి 28



తమిళనాడుకు ఇటు ఆంధ్ర,అటు తమిళనాడు అధికారులు సంయుక్తంగా తెలుగు గంగ నీటిని విడుదల చేశారు.శుక్రవారం తిరుపతి జిల్లా సత్యవేడు మండలం తొండుగులి జీరో పాయింట్ వద్ద తెలుగు గంగ ఈఈ సుబ్బరత్నారెడ్డి,తమిళనాడు నీటిపారుదల శాఖ ఏఈ సతీష్ తదితరులు పుష్పాలు వెదజల్లి జలహారతితో నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గంగ ఈఈ సుబ్బరత్నారెడ్డి మాట్లాడుతూ చెన్నై వాసుల దాహార్తిని తీర్చడానికి గంగను విడుదల చేసామన్నారు.తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కండలేరు జలాశయం నుంచి 1300 క్యూసెక్కులు మార్చి 24వ తేదీన గంగ విడుదల అయిందన్నారు.1996 నుంచి తెలుగు గంగ నీటిని క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు తమిళనాడుకు 113 టీఎంసీల నీటిని పంపడం జరిగింది అన్నారు.కాగా జీరో పాయింట్ వద్ద 0.32 సెంటీమీటర్ల లోతు 52 క్యూసెక్కుల ప్రవాహ వేగంతో గంగ పరవళ్ళు తొక్కుతోంది.మూడు నెలల పాటు తమిళనాడుకు గంగ ప్రవహిస్తుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగ డిఈ శ్రీహరి,ఏఈఈలు వెంకటేశులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ మాసం సందర్భంగా పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మండల అధ్యక్షుడు



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం మార్చ్ 28 :-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బి ఎమ్ రాధా కిషోర్ గారు నూరానీ మరియు జామియా మసీద్ నందు ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.

# పదవి విరమణ పొందిన గుడిపాల ఎంపీడీవో



గుడిపాల స్వర్ణ సాగరం మార్చి 28

గుడిపాల ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న శివరాజన్ శుక్రవారం పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా కాణిపాకం వద్ద ఓ ప్రైవేటు కల్యాణ మండపం నందు ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు పదవి విరమణ పొందిన ఎంపీడీవో శివరాజన్ దంపతులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు మాజీ జడ్పిటిసి సుమతి మురళి బాలాజీ నాయుడు మరియు అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఇతర పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తను నిర్వహించిన వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి అని కొనియాడారు

# సర్వ సభ్య సమావేశం మరియు మండల అభివృద్ధి రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండల ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించిన సర్వ సభ్య సమావేశ కార్యక్రమం లో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని అన్నీ డిపార్ట్మెంట్ వారితో సమీక్ష జరిపి వివరాలు తెలుసుకున్నారు.ఇంకా పెండింగ్ ఉన్న బిల్లులు కానీ ఎస్టిమేషన్స్ కానీ మాకు తెలియపరిస్తే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుందనిఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అండదండలుగా ఉంటూ సమస్య పరిష్కారానికి ముందుంటుంది కాబట్టి అధికారులు అందరూ నిత్యం మన నియోజకవర్గం, మన మండలం, మన పంచాయతీ ,మన గ్రామం అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గంజి మాల రామారావు , తాసిల్దార్, ఎంపీడీవో, జడ్పీటీసీలు,ఎంపీపీ, సర్పంచులు , అన్ని డిపార్ట్మెంట్ వారు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు రంజాన్ తోఫా అందించిన "సురేష్ గౌడ"



వి కోట స్వర్ణ సాగరం మార్చి 28:-

పలమనేరు నియోజకవర్గం,వి.కోట మండలం,కె.నక్కనపల్లి గ్రామంలో వి.కోట శ్రీధర్ మెడికల్స్ సురేష్ గౌడ్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఏటా ఇస్తున్న రంజాన్ తోఫా ఆ కుటుంబాలకు ఈ ఏటా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎ.కె.హాస్పిటల్స్ డాక్టర్ తమీమ్ బాషా మరియు శ్రీ లక్ష్మీ భవాని ఎంటర్ప్రైజస్ బి.యమ్.భాస్కర్ , డివిజన్ వైస్ ప్రెసిడెంట్ జిక్రియ, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# రైతులకు ఎమ్మెల్యేచే వ్యవసాయ పనిముట్లు పంపిణీ



నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 28:

నాగలాపురం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వి.సుబ్బరావు ఆధ్వర్యంలో అనుబంధ శాఖల అధికారులు,సిబ్బంది సమావేశమై ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలపై ప్రణాళికలు రూపొందించడంతో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమికి,రైతులు,వినియోగదారునికి మేలు జరుగుతుందన్నారు.అలాగే నాణ్యమైన,ఆరోగ్యవంతమైన పంటను పొందవచ్చని,పంట పండించే ఖర్చు కూడా బాగా తగ్గుతుందని వివరించారు. అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటరత్నమ్మ,గ్రామ రెవెన్యూ అధికారి నాగభూషణం, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసు యాదవ్,ఎంపీటీసి ప్రేమ సెల్వ కుమార్,ప్రధాన కార్యదర్శి పార్థిబాన్,బీజేపీ మండల అధ్యక్షుడు అయ్యప్పన్,ఐ టి డి పి మండల అధ్యక్షుడు వెంకటేష్,ఎంపిటిసి అభ్యర్థి నాగరాజ్,బాబా పళని,రాజా రామ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దిన గురువు భోగనాదం విజయభాస్కర్

కోట స్వర్ణసాగరం మార్చి 28

ఎంతోమంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులను తమ విద్యా బోధనతో ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు భోగనాథం విజయభాస్కర్ అని కోట మండల ఎంఈఓ దారా మస్తానయ్య పేర్కొన్నారు.కోట మండలం కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న భోగనాథం విజయభాస్కర్ శుక్రవారం పదవి విరమణ సందర్భంగా పదవి విరమణ వీడుకోలు సభను ఘనంగా నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిధులుగా కోట,వాకాడు, చిట్టమూరు మండలాల విద్యాశాఖ అధికారులు దారా మస్తానయ్య,జి శైలజ,బి.వి కృష్ణయ్య, ఎస్.కె నసీమ్ అలీ,కెవి ప్రసాద్ లు విచ్చేసారు. విజయ బాస్కర్ ను విద్యాశాఖ అధికారులు,తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూల మాలలు శాలువాలతో సత్కరించి వీడ్కోలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈసందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ భోగనాథం విజయభాస్కర్ చిన్నతనం నుండి కష్టపడి ఉన్నతమైన చదువులను చదివి ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి వినయ విధేయతలతో తను పనిచేసిన పాఠశాలలోని







విద్యార్థిని,విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో స్నేహభావంతో విద్యాబోధన అందించి ఎంతోమంది పేద విద్యార్థులను విద్యా కుసుమాలుగా తీర్చిదిద్దారని అన్నారు.భోగనాథ విజయభాస్కర్ ఆరవపాలెం,ఊనుగుంటపా లెం,పెద్ద గోవిందపల్లి,బాలిరెడ్డిపాలెం, కొక్కుపాడు కోట ఇలా అనేక పాఠశాలలో పనిచేసిన ప్రతిచోట ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచాడని కొనియాడారు.అంతేకాకుండా పనిచేసిన ప్రతి పాఠశాలలో అంకితభావంతో పనిచేసే అందరి మన్ననలు అందుకుని,పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి,ప్రత్యేక తరగతులను నిర్వహించి,విద్యార్థులను విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దారని,ఉపాధ్యాయ కుటుంబంలో పుట్టి,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు స్వీకరించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో కోట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, వంజివాక,పెద్ద గోవిందపల్లి ప్రధానోపాధ్యాయులు నాగయ్య, గిరిధర్ బాబు,కోట రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గ కార్యకర్తలకు నేను అండగా ఉంటాను

ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 28

కనిగిరి నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తలందరికి అండగా ఉంటానని కనిగిరి వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం హెచ్ఎం పాడు మండల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన మండల పార్టీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని హెచ్ఎం పాడు సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి తో కలిసి హెచ్ఎం పాడు మండలానికి మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన యక్కంటి.శ్రీనివాస రెడ్డి కి శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం హెచ్ఎం పాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాడు సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి ఎక్స్ ఎంపీపీ, గాండ్లపర్తి ఆదినారా యణ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, ఏరువా వెంకట్ రెడ్డి, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి సర్పంచ్



భవనం కృష్ణారెడ్డి సర్పంచ్, కష్టాల బాలయ్య సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, కత్తి రాజారావు సర్పంచ్, కస్తాల బేబీ, నారాయణస్వామి ఎంపిటిసి, గురు ప్రసాద్, తాని కొండల తిరుపతిరెడ్డి, వైసీ పీ కార్యకర్తలు అభిమానం పాల్గొన్నారు.

# పుట్టెడు బాధతో పదవ తరగతి పరీక్ష

కన్న తండ్రి ఆశయం కోసంపరీక్ష కు హాజరు

వి కోట స్వర్ణ సాగరం మార్చి 28:-



చిత్తూరు జిల్లా వి.కోటమండలం సి.యల్లా గరం ఉన్నత పాఠశాల లో పదవతరగతి చదువుతున్న వర్షిత తండ్రి శీనప్పనిన్నటి రోజున ఆకస్మికంగా చనిపోయారు. కొళ్ళు పల్లి కి చెందిన వీరి కుటుంబం చాలా నిరుపేద కుటుంబం అయినా కూతురిని అపురూపం గా పెంచుతూబాగా చదిచేవాడు. తన కూతురు మంచి ఉద్యోగం చేయాలని అందుకోసం నేను ఏమైనా చేస్తా నని పాఠశాల ఉపాధ్యాయులతో ఎప్పుడూచెబ ుతూఉం డేవారు.కంటికి రెప్పలా కాపాడే తండ్రి మరణం ఆపసిహృ దయాన్నకుంగి పోయేలాచేసింది.విషయంతెలుసుకున్న ఉపాధ్యాయులు ఆమెకు మానసిక ధైర్యం కలుగజేసి తండ్రి ఆశయం కోసం పరీక్ష ను రాసేలా ప్రోత్సహి ంచారు. తండ్రి ఆశయం నెరవేర్చుటకోసం ఆమె పుట్టెడు దుఃఖాన్ని దిగ మింగి పరీక్షలురాయ డం,అందరినీ కన్నీరుతెప్పించింది.ప్రభుత్వపరంగా ఆమెకు సహాయం అందించిన మరింత ఉన్నంతంగా ఎదగగలదని పలువురు అంటున్నారు..

# చదువును దూరం చేసే సెల్ ఫోన్ వద్దు - జూలియన్ రాజు

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 28







విద్యార్థులు సెల్ ఫోన్ కి దూరంగా ఉండి చదువు దగ్గర అవ్వాలని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు కోరారు. రేణిగుంట మండలం జీవగ్రంలోని పీఎం హైస్కూల్ లోని విద్యార్థులకు శుక్రవారం చేయూత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలు బాగుండాలని సదుద్దేశంతో ప్రభుత్వంతోపాటు అనేక స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు అవసరమయ్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పీఎం హైస్కూల్లో దేశ గర్వించదగ్గ వ్యక్తులు చదువుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. హెచ్ఎం మేరీ జోన్స్ మాట్లాడుతూ చేయూత సోషల్ సర్వీస్ సొసైటీ వారు పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమయ్యే విద్యా సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కె. పి సుధాకర్, హైమావతి, ఆనంద్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 50 శాతానికి పైగా వరి కోతలు పూర్తి - దిగుబడులు సాధారణం

-మండల వ్యవసాయ అధికారిణి శిరీష మరియు గణాంకాధికారి రాంప్రసాద్

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 28:



తోటపల్లి గూడూరు మండలంలో వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో వరి పైరుపై పంటకోత ప్రయోగాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరి పైరుపై పంట కోత ప్రయోగాలు మొత్తం 68 కి గాను నేటికి 45 నిర్వహించినట్లు వ్యవసాయ అధికారిణి శిరీష మరియు గణాంకాధికారి పి వి ఎస్ టి రాంప్రసాద్ లు సంయుక్తంగా ప్రకటించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ మండలంలో వరి పైరు కోతలు సుమారు 50 శాతానికి పైగా పూర్తి అయ్యాయని, మండలంలో సాధారణ దిగుబడులు నమోదవుతున్నట్లు వారు పేర్కొన్నారు. పంటకోత ప్రయోగాలవలన రైతులకు పంటల భీమా వర్తింపు లాంటి అనేక పరోక్ష ప్రయోజనాలు ఉంటాయి కనుక రైతులు, వ్యవసాయ సహాయకులకు, పంటకోత ప్రయోగాల నిర్వహణలో తమ వంతు సహకారం అందించాలని వారు రైతులను కోరారు. అలాగే అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు.

# రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపనకు విస్తృత ఏర్పాట్లును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఏప్రిల్ 2న మంత్రి లోకేష్ అనంత్ అంబానీ రాక మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 28

ఏప్రిల్ 2న కనిగిరి నియోజకవర్గంలోని పీసీ పల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపనకు భూమి పూజ చేయుటకు మంత్రి నారా లోకేష్,అనంత్ అంబానీ రానున్న నేపథ్యంలో శుక్రవారం మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి విస్తృతంగా ఏర్పాట్లు ను పరిశీలించ్చారు. ఈ సందర్భంగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్ పై శ్రీసిటీలో అవగాహన సమావేశం

శ్రీసిటీ, స్వర్ణసాగరం మార్చి 28:

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర పరోక్ష పన్నుల, సుంకాల మండలి (సి.బి.ఐ.సి.), భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ), మరియూ శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్ పై అవగాహన సమావేశం శ్రీసిటీలో శుక్రవారం జరిగింది. శ్రీ పి. ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్ మరియూ కస్టమ్స్, విశాఖపట్నం జోన్, నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పరిశ్రమలకు తాజా పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.శ్రీ ఆనంద్ కుమార్‌ను సాదరంగా ఆహ్వానించిన శ్రీసిటీ కార్య నిర్వాహక సంచాలకులు డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆయనతో తనకున్న దీర్ఘకాలిక పరిచయాన్ని గుర్తుచేసుకున్నారు. పారిశ్రామిక వర్గాలకు అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో శ్రీసిటీ లో ఈ సమావేశం నిర్వహిస్తున్నందుకు, ఆయనకు మరియు సి.బి.ఐ.సి. అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పారిశ్రామిక సంస్థలు, ముఖ్యంగా విదేశీ సంస్థలు విధాన మార్పులకు సులభంగా అనుగుణం చెందేందుకు ఇలాంటి పరస్పర చర్చలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.శ్రీ పి. ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్ మరియూ కస్టమ్స్, విశాఖపట్నం జోన్, నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పరిశ్రమలకు తాజా



పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.తయారీ పరిశ్రమలు, సేవలందించే సంస్థల ఆడిటింగ్ విధానాలు, అలాగే ఆధునిక సాంకేతికతల వినియోగం ద్వారా సమర్థత పెంపు వంటి పలు అంశాలపై శ్రీ ఆనంద్ కుమార్ ప్రసంగించారు. ప్రభుత్వం జీఎస్టీని సరళతరం చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, 'ఒక దేశం, ఒక పన్ను' విధానం వల్ల పన్ను చెల్లింపుదారుల సంఖ్య 70 లక్షల నుంచి 140 లక్షలకు పెరిగిందని, మధ్యస్థ పన్ను రేటు 14.5% నుండి 11.5%కి తగ్గిందని, దీని ఫలితంగా ఆర్థిక వృద్ధి వేగంగా కొనసాగుతోందని తెలిపారు. పరిశ్రమల అభ్యంతరాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చురుకైన విధానాన్ని అవలంబిస్తుందని, అభిప్రాయ సేకరణ యంత్రాంగం, ప్రత్యేక సహాయ బృందాలతో అనుసంధానాన్ని మెరుగుపరిచే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు కీలకంగా మారుతుందని, వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించడానికి ప్రాముఖ్యత సంతరించుకుంటుందని స్పష్టం చేశారు. పన్ను చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేయడంతో పాటు, పన్ను చెల్లింపుదారుల సంఖ్యను పెంచే లక్ష్యంతో తమ విభాగం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.శ్రీమతి ఆర్. ఏ. మాలతి, అసిస్టెంట్ కమిషనర్, ప్రస్తుత బడ్జెట్‌లలో వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, అంతర్గత జలమార్గాలు, సాగర్‌మాలా, ప్రధాన్ మంత్రి గతి శక్తి, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్,, పరిశోధన %ూ% అభివృద్ధి, స్టార్టప్‌లు, వ్యవసాయం మరియు ఇతర రంగాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను వివరించారు.శ్రీసిటీ పరిశ్రమలకు అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం, పరస్పర విజ్ఞాన మార్పిడి ద్వారా అనుసరణ సులభతరంగా చేయడం లక్ష్యంగా సమావేశం సాగింది. వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఈ సమావేశంలో జీఎస్టీ ఆడిట్లు, అనుసరణ విధానాలు, కొత్త నియంత్రణా అవసరాలు వంటి అంశాలపై విలువైన సమాచారం పొందారు. అలాగే, పన్నుల అమలులో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వ అధికారులతో చర్చించే అవకాశం ఈ కార్యక్రమం అందించింది. సదస్సుకు హాజరైన వారు, సి.బి.ఐ.సి అధికారులను ప్రశంసిస్తూ, పారదర్శకమైన మరియూ సమర్థవంతమైన పన్ను వ్యవస్థ కొనసాగింపునకు వారు అందిస్తున్న సహకారానికి, శ్రీసిటీ పరిశ్రమల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయండి

:ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

చిత్తూరు,స్వర్ణ సాగరం మార్చి 28

స్వర్ణాంధ్రా వైపు అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఏపీ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆయన విన్నపాన్ని మన్నించిన ఎన్డీఏ సర్కార్ తక్షణమే స్పందించి, ఆంధ్రప్రదేశ్లో నూతనంగా 1840 అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకుగాను 30 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటని వివరణ కోరుతూనే.., ఏపీలో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా 92 వేల అంగన్వాడి కేంద్రాలన్నాయని పేర్కొన్న




ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అప్గ్రేడేషన్ కోసం సగటు అంగన్వాడి కేంద్రాలలో సుమారు 6.5శాతం ఉందనీ.., ఈవిధంగా ఏపి విషయాన్ని పరిశీలిస్తే 5 శాతం వెనుక బడిన విషయాన్ని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లోని అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయనీ అక్కడ పనిచేసే సిబ్బంది చాలీచాలనీ జీతాలతో విధులను నిర్వర్తిస్తూ తమ గోడును ఎవ్వరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్నారని, సిబ్బంది దుస్థితిని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారాయన.ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఏపీలో అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విన్నవించారు. ఇందుకు యూనియన్ మినిస్టర్ సానుకూలంగా స్పందించారు.. ఆంధ్రప్రదేశ్కు సంబంధించి సుమారు 864 అంగన్వాడి కేంద్రాలు ఆమోదించబడ్డాయని సమాధానం ఇచ్చారు. మిషన్ ఫోషన్ ప్రారంభమైనప్పటి నుంచి ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకం ఆధ్వర్యంలో నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. అట్టడుగు ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలను కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.. అయితే ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు నిధులను విడుదల చేయలేదనివివరించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని యూనియన్ మినిస్టర్ ఉద్ఘాటించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ తాను లోక్ సభలో సభ ముందుంచిన అంశాలను పరిగణనలోకి తీసుకొన్న కేంద్ర ప్రభుత్వం.. తక్షణం స్పందించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్లో నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేసిందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా నిధులను కూడా తక్షణం మంజూరు చేయడం ఎన్డీఏ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని.. కొనియాడారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆయన ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



ఐరాల, మార్చి 28 స్వర్ణ సాగరం

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం. శుక్రవారం కమిటీ చైర్ పర్సన్ ఎంపీపీ మోహన్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు వైద్యం అందిస్తున్న ఆసుపత్రి సిబ్బంది మరియు ఫీల్డ్ ఆరోగ్య సిబ్బంది సేవలను కొనియాడుతూ మరింత వైద్య సేవ రోగులకు అందించాలని కోరారు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.నాగంవాండ్లపల్లి సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ లేబరేటరీ లో ప్రజలకై అందిస్తున్న అత్యాధునిక రక్త పరీక్షల మరియు గల్ల పరీక్షల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మరింత గా రోగులకు సేవలు అందించాలని ఆసుపత్రి పరిసరాలను మరింత శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు .ఇంచార్జ్ ఎంపీడీవో భువనేశ్వరి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారు.వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్క రోగికి అత్యంత నాణ్యమైన వైద్యాన్ని త్రాగునీటిని ఆహ్లాదకరమైన ఆసుపత్రి ఆవరణాన్ని అందుబాటులో ఉంచడమే ప్రతి ఒక్క ఆసుపత్రి సిబ్బంది యొక్క మొట్టమొదటి విధి గా ఉండాలని, అందుకే ప్రతి ఒక్క ఆసుపత్రి సిబ్బంది కట్టుబడి ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పలు ఆసుపత్రి అభివృద్ధి విషయాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం కార్యనిర్వాహణ అధికారి ఈశ్వర్ , మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 28

ఇందుకూరుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ కార్యాలయం నిర్వాహకులు తెలిపారు

ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు




నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 28

రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు పి. హెచ్.పి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరులోని ఆస్థాన చిష్టియ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం రోజు సాత్విక శ్రీ జన్మదినం సందర్భంగా ఆమె తల్లిదండ్రులు సురేష్ మౌనిక వితరణ చేసినటువంటి నిత్యావసర సరుకులను ఈ ఆశ్రమంలో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి విశ్రాంతి ఏఎస్ఐ మహబూబ్బాషా మాట్లాడుతూ ఆరవ తరగతి చదువుతున్న వయసు నుండే సాత్విక శ్రీ ఇటువంటి సేవా భావాలను అలవర్చుకోవడం ఎంతో అభినందినియమని ఆయన అన్నారు. పిల్లలు చిన్న వయసు నుండే సమాజం పట్ల బాధ్యత, కరుణ, సేవ, అంకితభావంతో పనిచేసే విధంగా వారిని తీర్చి దిద్దుతున్నటువంటి సాత్విక శ్రీ తల్లిదండ్రులు సురేష్ మౌనికను ఆయన అభినందించారు. సమాజంలో ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు ఈ విధమైనటువంటి ఉన్నత భావాలను అలవాటు చేయాలని, వారు సమాజం పట్ల అంకిత భావంతో పనిచేసే విధంగా సమాజంలో రేపటి తరం మార్పు తీసుకువచ్చి వారు నిరుపేదలు, అనాధలు, అభాగ్యులకు అండగా నిలిచే విధంగా వారిని తీర్చిదిద్ది వారి చదువులలో వారికి ఈ లక్షణాలు ఉపయోగపడే విధంగా వారిని తీర్చిదిద్దాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పిహెచ్పి జిల్లా అధ్యక్షులు శాఖ వరపు వేణుగోపాల్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, సచివాలయం అడ్మిన్ అనిల్, ఉపాధ్యాయులు సుభహాన్, స్వచ్ఛంద సేవకురాలు చంద్రిక, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షకు 10 మంది ఆబ్సెంట్

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 28 :-



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో 10వ తరగతి జీవశాస్త్రం పరీక్షకు 599 విద్యార్థులకు గాను 589 మంది హాజరయ్యారని ఇన్చార్జ్ ఎంఈవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. 10 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కాణిపాక స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ , శాసనమండలి సభ్యులు వేపాడు చిరంజీవి రావు



కాణిపాకం, మార్చ్ 28 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ మరియు శాసనమండలి సభ్యులు వేపాడు చిరంజీవి రావు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ మరియు శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13న అంబేద్కర్ గురుకులాలలో 5 వ తరగతి ఇంటర్ ప్రవేశ పరీక్ష

కోడూరు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 28

ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశ పరీక్షలుఏప్రిల్ 13న నిర్వహిస్తున్నట్లు కోడూరు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తెలిపారు.5 వ తరగతి ప్రవేశ పరీక్ష 13 ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఇంటర్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాలకు నేరుగా ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు

# వేసవిలో విద్యుత్ సమస్యలు రానివ్వొద్దు



ఎస్ సి కి వినతి పత్రం అందజేసిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 28

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. శుక్రవారం కనిగిరి విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఎస్ సి కట్ట వెంకటేశ్వరరావు కి రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని పట్టణంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ముందస్తుగా వినతి పత్రం అంద చేయగా ఆయన సానుకూలంగా స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఎక్కడైతే లోఓల్టేజీ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ ఉమాకాంత్ విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై విద్యుత్ బారాలు ఉపహరించుకోవాలి.



బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 28

ప్రజలపై విద్యుత్తు బారాలు ఉపసంహరించుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై విద్యుత్తు చార్జీల ఇంధన సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు సెస్సులు రద్దు చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమంతునిపాడు మండలంలోని నందనవనం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని విద్యుత్తు రంగంలో ప్రజా వ్యతిరేక సంస్కరణ అమలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై 32వేల కోట్ల రూపాయలు హారాలు మోపాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు అదా నీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న సే కి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో విద్యుత్ వాడితే వినియోగదారుల బిల్లులు చెల్లించారని ఆ బిల్లును చెల్లించిన బిల్లులకు విద్యుత్తు నేడు తిరిగి బిల్లులు చెల్లించడం ఇది పేదలను దోసి పెద్దలకు కట్టబెట్టే కుట్రలో భాగమన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు అదనకు భారం వేయమన్న హామీ ఈరోజు నీటి మూటగా మారిందని ఎద్దేవ చేశారు సంవత్సరము కాలంలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత నేటి మధ్యంతర ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికల ఫలితాలని గుర్తు చేశారు ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగనే ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయని ఇప్పటికైనా ఆలోచించుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మర్శించకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించకుండా పరిపాలన సాగించాలని వీరు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కత్తి ఏబు జుటికే ఏలియా ఎస్ వెలుగొండయ్య రాములు వెంకటేశ్వర్లు తోపాటు స్థానిక వినియోగదారులు ఉదయ్ కిరణ్ ప్రణయ్ ఎం శ్రీను కావేటి వెంకటేశ్వర్లు ప్రియ ఆనంద్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి సేవలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



ఐరాల ,మార్చి 28 స్వర్ణ సాగరం

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం అందించగ ఆలయ అధికారులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు.

# స్వామి వారి హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 1,34,52,997



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం, మార్చ్ 28 స్వర్ణ సాగరం

స్వామి వారి హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్. కాణిపాకం శ్రీ వరసిద్ది స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 21 రోజులకు రాబ డిన ఆదాయం -1,34,52,997 రూపాయలు,బంగారం :- 31. గ్రాములు,వెండి 2, కిలోల 420 గ్రాములు గో సంరక్షణ హుండీ ద్వారా - 7,300 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా - 40,404 రూపాయలు.ఫారిన్ కరెన్సీ యు ఎస్ ఏ - 620. డాలర్స్ . ఆస్ట్రేలియా- 20. డాలర్స్ . కెనడా - 50. డాలర్స్. ఇంగ్లాండ్-10.పౌండ్స్ .మలేషియా- 4. రిగిట్స్ . యూరో - 10.యూరో .సింగపూర్ - 11.డాలర్స్ .ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ , తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చిట్టెమ్మ, ఏఈఓలు - ఎస్.వి. కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి 'సహకారం'



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

రైతుల సంపూర్ణ అభివృద్ధికి తంగేళ్లపాలెం ప్రాథమిక సహకార సంఘం అఫీసియల్ పర్సన్ ఇంచార్జి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ తిరుపతి పి. రవిబాబు తెలిపారు. స్తానిక తంగేళ్లపాలెం పిఏసిఎస్ లో శుక్రవారం మహాజనసభను నిర్వహించారు. 2025-26 బడ్జెట్ పై తీర్మానించారు. రూ. 85 లక్షల బడ్జెట్ తో ముందుకెళ్తున్నట్లు రవిబాబు తెలిపారు. రామచంద్రపురం వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, నిధులపై చర్చించి ఆమోదించారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను విరివిగా ఇచ్చేందుకు అంగీకరం తెలిపారు. సీఈవో చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఏప్రిల్ 11 జరిగే లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

భారతదేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ 11 జరిగే లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తిరుపతి జిల్లా కార్యదర్శి తాలేటి రామచంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాతాలేటి రామచంద్ర మాట్లాడుతూ పెరిగిన ధరలను నియంత్రించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జాతీయ సంపద ప్రభుత్వాస్తులను ప్రైవేటీకరణం చేయడం తక్షణమే ఆపేయాలని, దేశంలో బిజెపి చేస్తున్న మతతత్వ రాజకీయాలను ఆపాలన్నారు. నేతాజీ , ఐ. ఎన్.ఏకి సంబంధించినపత్రాలను కేంద్ర ప్రభుత్వం బహిరంగపరచాలని ఈ లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో ఏప్రిల్ 11వ తేదీన ఢిల్లీలో (లాంగ్ మార్చ్)జరిగే ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రైవేటు చదువులు వద్దు-ప్రభుత్వ చదువులే ముద్దు

అభివృద్ధి దిశగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల-

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 28

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న నూతన భవన నిర్మాణము మరియు మరమ్మతు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్(అభివృద్ధి కమిటీ సభ్యులు-పూర్వపు విద్యార్థి) అబ్దుల్ గఫార్ పర్యవేక్షించి కాంట్రాక్టర్/ సూపర్వైజర్ షేక్ రసూల్ కు సలహాలిస్తూ ఈ యొక్క అభివృద్ధి కార్యక్రమం విద్యార్థుల యొక్క చదువులకు ముడిపడిన అంశమని, కావున కాంట్రాక్టర్లు చాలా నాణ్యతగా మరియు త్వరగా నిర్మాణములను పూర్తి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు, అప్పటి శాసన సభ్యులు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి గారి చొరవతో ఈ కళాశాలను ఎలాంటి కార్పస్ ఫండ్ చెల్లించకుండా మంజూరు చేయడం జరిగిందని, అప్పుడు కళాశాలను తాత్కాలికంగా పట్టణంలో షెడ్లలో కళాశాల ప్రారంభించి తదుపరి అప్పటి అభివృద్ధి కమిటీ కృషి వలన సుమారు 16 ఎకరముల పొలమును కళాశాల పేరుతో కొనుగోలు చేసి అప్పటి మంత్రివర్యులు కళా వెంకట్రావు గారు శంకు స్థాపన చేసి నిర్మాణములు పూర్తి కాగానే అప్పటినుండి కళాశాల ఈ ప్రాంతంలో కొన సాగుతుందని, కొంత స్థానిక ప్రైవేటు కళాశాలలో పోటీ తత్వంతో ఈ యొక్క కళాశాల అభివృద్ధికి నోచుకోక కళాశాల మూసివేసే పరిస్థితి వచ్చిన



సమయంలో ప్రస్తుత శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చొరవతో ఉన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ను ప్రారంభించగా విద్యార్థుల అంచలు అంచలుగా అభివృద్ధి కాగా అభివృద్ధిని గుర్తించిన NAC అభివృద్ధి నిధులకు ప్రతిపాదనలు పంపగా కళాశా లకు అభివృద్ధి కొరకు పి.ఎం. ఉ.ష. పథకం కింద ఐదు కోట్లు మంజూరు కావడం చాలా హర్షదాయక మన్నారు. ఈ మధ్యకాలంలో ప్రస్తుత మన జిల్లా మంత్రివర్యులు డోలా వీరాంజనేయులు మరియు స్థానిక శాసన సభ్యులు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.కావున త్వరగా పనులు పూర్తి చేసి భవనములు ఉపయోగం లోనికి వస్తే ఈ కళాశాలకు పూర్వపు వైభవం మరలా వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె. ఉషారాణి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నం వాసుదేవరాయుడుకు ఘన సత్కారం



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉన్నం వాసుదేవ నాయుడుకి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. వాసుదేవ నాయుడుకు పుష్పమాలలు వేసి పూల కిరీటం అలంకరించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అధికారంలో లేనప్పుడే పార్టీని కాపాడుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేయడమే మన ప్రథమ కర్తవ్యం గా పని చేద్దామని అంజూరు తారక శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో సీనియర్ నాయకుడు ఉన్నం వాసుదేవ నాయుడు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావడం మనందరికీ గర్వకారణం అని, ఆది నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడని కొనియాడారు. నన్ను పిలిచి అభినందించినందుకు అంజూరు తారక శ్రీనివాసులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, స్వర్ణ మూర్తి, భాస్కర్ ముదిరాజ్, చంద్రరాజు,దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పట్టణ యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్,వైయస్సార్సీపి నాయకుల బాల్ శెట్టి చంద్ర శేఖర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, మని నాయుడు,పజిల్, ఆశ కిరణ్, వేలూరు రమేష్,కళ్యాణ్,విజయ్ కుమార్ రెడ్డి, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పులి మస్తాన్ 9వ వర్ధంతి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత నాయకుడు కీ.శే. పులి మస్తాన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పులి శ్రీకాంత్ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పులి మస్తాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళిత కుటుంబ సభ్యులందరూ అందరితో ఆత్మీయంగా ఉంటూ వాళ్లందరికీ ఈ ఆపద వచ్చిన తాను ఉన్నానంటూ గత 40 ఏళ్లకు అనేక సందర్భంలో దళిత కుటుంబంలో అనేక సందర్భంలో దళిత కుటుంబ సభ్యులు కాకుండా మైనార్టీ వర్గములకు బీసీలకు ముఖ్యంగా మా కుటుంబ సభ్యులు ఉంటూ పులి మస్తాన్ గారు భౌతిక దూరమై 9 సంవత్సరాలు పూర్తి ఇమాకే ఆశ్చర్యం ఉంది భౌతిక దూరమై దూరమైన మాలో ఒక ఆత్మీయుడుగా ఒక అనగా ఉన్నారు అన్ని కులాలతో ఆత్మీయుడుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జనామాల గురవయ్య,అంకయ్య,అల్లం మణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో ఓబీసీమోర్చా జాతీయను కలసిన కోలా ఆనంద్.



స్వర్ణ సాగం- శ్రీకాళహస్తి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికగాబడినది.. సోము వీర్రాజుతో పాటు ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ను ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ తరుపున ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా శ్రీ సోము వీర్రాజు ఎన్నిక కావడంతో డిల్లీలోని సంఘం,బీజేపీ, ఎన్డీయే రాజకీయ పక్షాల పెద్దలను గత రోజులుగా మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతున్నది. అందులో భాగంగానే సోము వీర్రాజు తో పాటు కోలా ఆనంద్ డాక్టర్ కె. లక్ష్మణ్ ను కలిసామన్నారు.

# ఏఐసీసీ సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు





స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

రాహుల్ గాంధీ అధ్యక్షతన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే సారథ్యంలో పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డితో న్యూ ఢిల్లీ లోని ఏఐసిసి ప్రధాన కార్యాలయం లో ఏఐసీసీ సమీక్ష సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు,న్యూఢిల్లీలో జరిగినటువంటి ఏఐసిసి సమావేశము నందు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాబోవు ఎలక్షన్లలో పార్టీ గెలుపుకై ఏ విధంగా పోరాడాలి, పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి దిశా నిర్దేశం చేస్తూ రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలియజేశారు, మల్లికార్జున కర్గే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబంలో ప్రతి ఒక్కరూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేవరకు సైనికుల వలె పనిచేయాలని, భారతదేశం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కళిందర్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు శబరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం దాసరి తదితరులు పాల్గొన్నారు

# 53 లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**చిత్తూరు,స్వర్ణసాగరం,మార్చి28**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ముందుండి నడిపిస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరులో మహాత్మా జ్యోతి రావు పులే బిసి భవన్ లో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు వసతి గృహాలను ఇంచార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహావిష్కరణ చేసి విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సహాయక ఉపకరణాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో బిసి ల సంక్షేమానికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి సేవలను నిరంతరం స్మరించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు బిసి లు తమ వంతు పాత్ర పోషించారని, వారికి ప్రభుత్వం ఎల్లపుడూ ఋణపడి ఉంటుందన్నారు. బిసి లంటే బ్యాక్ వార్డ్ కాస్ట్ గా కాకుండా బ్యాక్ బోన్ కాస్ట్ గా భావించి వారి అభివృద్ధిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించదన్నారు. నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా వాసి కావడం మన అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసిల అభివృద్ధికి బృహత్తర కార్యక్రమాలను చేపట్టుటకు సిద్ధంగా ఉన్నారని, ఇందులో భాగంగా రాష్ట్రంలో మరే జిల్లాలో లేని విధంగా గతంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2017 సం.లో మంజూరైన బిసి భవన్ ను సకల సౌకర్యాలతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బిసి ల జీవనోపాధులను మెరుగపరచడానికి వ్యవసాయ, పశు పోషణ, మొదలైన రంగాల ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.4,000 లు పెన్షన్ పంపిణీ చేసి శభాస్ అనిపించుకున్నారన్నారు. మహిళలకు సహాయంగా వారికి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 9 నెలల కాలంలో చిత్తూరు డిపోకు 31 నూతన ఆర్టీసీ బస్సులను మంజూరు చేశామన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. చిత్తూరు జిల్లా చెన్నై, బెంగళూరు పట్టణాలకు దగ్గరగా ఉండడం, ఎక్స్ ప్రెస్ వే , నేషనల్ హైవే లు అనుసంధానం కావడంతో పలు పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉందని, యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యుల చొరవతో స్వచ్ఛంద సంస్థలు నోడల్ ఏజెన్సీల ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో దాదాపు 301 మంది విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ట్రైసైకిల్ లు, హియరింగ్ ఎయిడ్ లు, మొదలగు సహాయక ఉపకరణాల పంపిణీ చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని హంగులతో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి భవన్ ను నిర్మించుకున్నామని, ఈ భవనంలో భవిష్యత్తులో పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. బిసిల అభ్యున్నతికి అవసరమైన పలు సమావేశాలు, పోటీ పరీక్షల నిర్వహణకు అవసరమైన శిక్షణా తరగతులు, సామాజిక కార్యక్రమాలు నిర్వహణకు బిసి భవన్ ను ఉపయోగించడం జరుగుందన్నారు. కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు అవసరమైన వెలుతురుతో కూడిన గదులు, త్రాగునీటి వసతి, వంట గది, అదనపు గదులతో బిసి భవన్ నిర్మాణం చేయడం జరిగిందని, బి సి సంక్షేమ శాఖ అధికారులు బి సి భవన్ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ఏకైక అజెండాగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రాజకీయంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ లకు సమాన హక్కులు కల్పించారు. బిసి ల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిత్యం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, ఉప మేయర్ రాజేష్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు చల్లా బాబు, ఏ ఎస్ మనోహర్, గాంధీ, అట్లూరి శ్రీనివాసులు, చంద్ర ప్రకాష్, కార్పొరేటర్లు సుజని, అశోక్, ఇందు కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రమణ, బీసీ నాయకులు సిఏంటి త్యాగరాజన్, షణ్ముగం, సతీష్, శ్రీనివాసులు, పూసల రవి, రాణి, శరత్ చంద్ర, అద్దంకి రమణ, విజయ కుమార్, నాగరాజు గౌడ్, ధరణి ప్రకాష్, వెంకటేష్ యాదవ్, గోపాల్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.




## బట్టీల్లో, పరిశ్రమల్లో..చిన్నారులు

# 'బాల్యం' వసివాడుతోంది

### - పట్టించుకోని కార్మిక శాఖ... కొరవడ్డ నిఘా



స్వర్ణ సాగరం –శ్రీకాళహస్తి

ఆడి పాడాల్సిన పసి ప్రాయం ఇటుక బట్టీల్లో, కర్మాగారాల్లో వసి వాడుతోంది ..బడిలో చదువుకోవాల్సిన చిన్నారులు బాల కార్మికులుగా మారుతున్నారు. ఇండస్ట్రియల్ కారిడారుగా దిన దినాభివృద్ధి చెందుతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బాల కార్మికులుగా మారుతున్న చిన్నారుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. వీరిలో వలస బాల కార్మికులే ఎక్కువ. కొందర్ని పేదరికం కారణంగా వారి తల్లిదండ్రులే తమతో పాటు పనులకు తీసుకెళ్తుండగా, అమ్మానాన్నలు లేక ఇంకొందరు రోడ్డున పడుతున్నారు. చిన్నారులతో పనులు చేయించడం నేరమని తెలిసినా, అటు తల్లిదండ్రులు కానీ, ఇటు యాజమాన్యాలు కానీ పట్టించుకున్న పాపాన పోట్లేదు. కార్మిక శాఖ ఉన్నా లేనట్లుగానే వ్యవహరిస్తోంది. దీంతో బాలల హక్కులు హరించబడుతున్నాయి. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ఐక్య రాజ్య సమితి ఏటా జూన్ లో 'ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నా, కార్మిక శాఖ తోపాటు పలు ఎన్జీవోలు శ్రమిస్తున్నా ఆచరణ మాత్రం మధ్యేనని చెప్పక తప్పని పరిస్థితి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గడిచిన నాలుగేళ్లుగా 32 బాల కార్మిక కేసులు నమోదు కావడం ఇందుకు తార్కాణం.

**కొరవడ్డ నిఘా**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు, కర్మాగారాలు, ఇటుక బట్టీలు, క్వారీలు, క్రషర్లు, హోటళ్లు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఇటుక బట్టీల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు పని చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటితో పాటు అనేక టీ దుకాణాలు, హోటళ్లు, మెకానిక్ షాపులు తదితర చోట్ల, వివిధ పరిశ్రమల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు. అయితే అధికారులు ఫిర్యాదులు వస్తేనే వాటిలో తనిఖీలు నిర్వహిస్తున్నారనీ, లేదంటే అటు వైపు కన్నెత్తి చూడట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రీకాళహస్తి–ముచ్చివోలు రోడ్డు మార్గంలో ఉన్న ఓ ఇటుక బట్టీలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన చుంకి నాగ్ అనే బాల కార్మికురాలు ప్రమాదవశాత్తు నీటి తొట్టి గోడ కూలి ఇటీవల మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం క్రాస్ వద్ద విజయ ఆగ్రో పడకల తయారీ కర్మాగారంలో 14 ఏళ్ళు కూడా నిండని నలుగురు బాల కార్మికులను సిఐటియు నాయకులు బుధవారం గుర్తించారు. వీరిలో బాలికలు కూడా ఉండటం గమనార్హం. ఇలా చెప్పుకుంటూ పోతే ఇటుక బట్టీల్లో, చిన్నాచితకా పరిశ్రమల్లో వందలకొద్దీ బాల కార్మికులున్నట్లు సమాచారం. 2020 నుంచి 2024 వరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా బాల కార్మికులకు వ్యతిరేకంగా 32 మంది యజమానులపై కేసులు నమోదు కావడం గమనార్హం. కేవలం ప్రత్యేక సందర్భాల్లోనే కాకుండా తరచూ బాల కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో కార్మిక శాఖాధికారులు తనిఖీలు నిర్వహిస్తే కొంతైనా ప్రయోజనం ఉంటుందని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా కార్మిక శాఖ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**చర్యలు తీసుకుంటాం: రంగనాథ్, అసిస్టెంట్ లేబర్ అధికారి, శ్రీకాళహస్తి**

తంగేళ్లపాలెం క్రాస్ సమీపంలో నిర్వహిస్తున్న ఓ పిడకల తయారీ పరిశ్రమలో బాల కార్మికులు పనిచేస్తున్నట్లుగా తమకు ఫిర్యాదు అందింది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. బాల కార్మికులు పనిచేస్తున్నట్టు రుజువైతే యాజమాన్యంపై కేసులు పెడతాం. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. గత నాలుగేళ్లలో 32 కేసులు నమోదు చేశాం. రూ. 1.79 లక్షలు జరిమానా విధించాం.

# శివుని సేవలో నటుడు నితిన్



**స్వర్ణ సాగరం–శ్రీకాళహస్తి**

ప్రముఖ వెండితెర నటుడు నితిన్ శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఆయనకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికగా, ఎమ్మెల్యే బొజ్జల ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు, శేష వస్త్రాలు సమర్పించారు.

# మునీంద్ర భౌతికాయానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**స్వర్ణ సాగరం –శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పట్టణం, కొండమిట్టకు చెందిన కీ.శే. పనపాకం మునీంద్ర బాబు శివైక్యం చెందారు పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాజి శరవణ కుమార్,పట్టణ యువత అధ్యక్షుడు సురావారి సురేష్ ,కంట ఉదయ్ కుమార్, మున్న రాయల్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్ , పెరుమాళ్,ఆశ కిరణ్,జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.లి

# ఇఫ్తార్ విందులో బొజ్జల దంపతులు



**స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తిలో రంజాన్ మాసం సందర్భంగా "ఇఫ్తార్ విందు" ఏర్పాటు చేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ముస్లిం సోదర సోదరీమణుల ఆత్మీయతల మధ్య ఇఫ్తార్ విందు జరిగిందన్నారు.అందరికీ "ఈద్–ఉల్–ఫితర్" శుభాకాంక్షలను బొజ్జల సుధీర్ రెడ్డి ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి నువ్వు తెలుగుదేశారు.

# శ్రీకాళహస్తి ముస్లీం సోదర,సోదరీ మణులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా.

**స్వర్ణ సాగరం –శ్రీ కాళహస్తి**





రంజాన్ మాసం ఉపవాసాలు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని వినుత కోటా నివాస గృహం వద్ద పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ముస్లీం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ముస్లీం సోదరులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ముస్లీం సోదరులు శ్రీమతి వినుత కోటా దంపతులకు, జనసేన నాయకులకు దువాన్ తో ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట గణేష్, పేట చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, లక్ష్మి, పేట చిరంజీవి, చంద్ర శేఖర్ రావు, నితీష్, వెంకటరమణ యాదవ్, గాయత్రి, శారద, శ్రీనివాస్, మని, దినేష్, ఉదయ్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో 20 మందితో ప్రయాణం డ్రైవర్ పై కేసు

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 28**



కనిగిరి–పొదిలి హైవే రోడ్డులోని పొగాకు బోర్డు దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా,ఓ ఆటోలో 20మందితో ప్రయాణం చేయుచుండగా కనిగిరి ఎస్సై శ్రీరామ్ ఆధ్వర్యంలోపోలీసులు విస్మయం నోందారు.పొదిలి వైపు నుండి కనిగిరి టౌన్ కి 39 ఎదీ% 1396 అను నంబర్ గల ఆటో డ్రైవర్ అయిన ముద్దాయి తన వాహనమును అతివేగంగా, నిర్లక్షంగా నడుపుతూ ఆటోలో నిండుగా 20 మంది జనాలను ఆటో రెండు వైపుల ఎక్కించుకొని ఆటోలో ముద్దాయి ప్రక్కనే రెండు వైపుల జనాలను కూర్చొబెట్టుకొని ఎటువంటి లైసెన్స్, ఇన్సురెన్స్ లేకుండా ఆటోను వేగంగా, నిర్లక్ష్యంగా, అజాగార్తగా నడుపుతూ మానవ ప్రాణాలకు, ఇతర వ్యక్తి గత భద్రతకు ప్రమాదం జరిగే విధంగా ఆటో నడుపుచుండగా, ఎ స్సై సదరు ఆటో డ్రైవర్ ను అదుపులోనికి తీసుకొని ఆటో సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది.ఎవరైనా పరిమితి మించి ఆటోలో కూలిలను లెక్కించిన మరియు ఆటో లో ముందు వెనకాల ప్రయాణికులు ఎక్కించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని, జైలుకు పంపబడునని ఆయన తెలిపారు.

# ఆస్ట్రేలియా టూర్‌లో సమంత బిజీ బిజీ..



టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇప్పుడు సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ బారిన పడినప్పటి నుండి కూడా సమంత తన పూర్తి దృష్టి ఆరోగ్యంపైనే పెడుతుంది. ఇక వీలున్నప్పుడల్లా విహార యాత్రలకి వెళుతూ రిలాక్స్ అవుతుంది. ఇప్పుడు సమంత ఆస్ట్రేలియా వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది. సిడ్నీ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో ఓ రోజంతా సరదాగా గడిపిన సామ్, ఆ అద్భుతమైన క్షణాలను కెమెరాలలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోలలో సమంత క్యాజువల్ డ్రెస్‌లో ఉన్నా మరింత క్యూట్‌గా కనిపిస్తుంది. అయితే సమంత అక్కడి అందమైన ప్రకృతిని , జంతువులని చూస్తూ చాలా మురిసిపోయింది. ఆస్ట్రేలియా వెకేషన్ పిక్స్‌లో సమంత బూడిద రంగు ఫుల్ స్లీవ్ చొక్కా, నీలి రంగు జీన్స్ లో మెరిసింది. కౌబాయ్ క్యాప్ స్పెషల్ అట్రాక్షన్. ఇక తన పోస్ట్‌లో ప్రకృతి, జంతువులు, మంచి వైబ్స్! కంగారూలకు ఆహారం ఇవ్వడం నుంచి నిద్రపోతున్న కోలాల వరకు ఇది చాలా ఆనందమైన సమయం! ఆస్ట్రేలియన్ వన్యప్రాణుల కోసం వారు చేసే అద్భుతమైన పునరావాస పనులన్నింటికీ ఏ  బృందానికి అభినందనలు అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. అయితే సమంత పోస్ట్‌కి ఓ నెటిజన్ ఈ ఫొటోలను ఎవరూ తీశారని అడగగా, దానికి సిడ్నీ టూర్ గైడ్ నయోమి అని సమాధానం ఇచ్చింది. అంటే సమంత వెకేషన్ పిక్స్ తీసింది అక్కడి లోకల్ టూరిస్ట్ గైడ్ అని చెప్పుకొచ్చింది. సమంత రాజ్ డీకే దర్శక ద్వయంలోని రాజ్ నిడుమోరుతో ప్రేమలో ఉందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అతనితో కలిసి ఆస్ట్రేలియా టూర్‌కి వెళ్లిందేమొ అని నెటిజన్స్ బావిస్తున్నారు. ఇటీవల రాజ్‌తో ఎక్కువగా కనిపిస్తుంది సమంత. రీసెంట్‌గా ఈ జంట ఎంగేజ్మెంట్ కూడా చేసుకుందని, అందుకు సాక్ష్యంగా ఓ డైమండ్ రింగ్ కూడా చూపించారు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి గురించి జోరుగా ప్రచారాలు సాగుతున్నా ఇద్దరిలో ఎవరు స్పందించడం లేదు. ఇక సమంత తదుపరి చిత్రం రాజ్-డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3. ఈ సిరీస్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకోగా, ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజ్-డీకే దర్శకత్వంలోనే 'రక్త్ బ్రహ్మాండం: ది బ్లడీ కింగ్‌డమ్' అనే వెబ్ సిరీస్ రూపొందుతుండగా, అందులోను సామ్ నటిస్తున్నట్టు తెలుస్తుంది. ఇక సమంత స్వయంగా నిర్మిస్తున్న 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలోనూ ఆమె మెరిసి అలరించనుంది.

## ఆసక్తికరంగా కర్మణ్యే వాధికారస్తే టీజర్...



వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కర్మణ్యే వాధికారస్తే' ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగా భావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ సినిమా కథాంశం. అమర్ దీప్ చల్లపల్లి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. డి.ఎస్.ఎస్. దుర్గా ప్రసాద్ దీనిని నిర్మించారు. శత్రు బ్రహ్మాజీ , 'మాస్టర్' మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో పోషించిన ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలను పృథ్వీ, శివాజీ రాజా, శ్రీసుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు చేశారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు. విశాఖపట్నం, హైదరాబాద్ లలో చిత్రీకరణ జరుపుకున్న 'కర్మణ్యే వాధికారస్తే' చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారధి స్టూడియోస్ లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి విడుదలైన టీజర్ ఉత్కంఠభరితంగా నిలిచి సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. శివకుమార్ పెళ్ళూరు కథ, సంభాషణలు సమకూర్చిన ఈ సినిమాకు గ్యానీ సంగీతం అందించారు.

# గోపీచంద్ కోసం అశోకవనంలో బ్యూటీ

గోపీచంద్ హీరోగా 'ఘాజీ' ఫేమ్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాతగా ఈ చిత్రం ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూట్‌కి వెళ్లనుంది. అయితే ఈ చిత్రం గోపీచంద్ సరసన హీరోయిన్‌గా రితికా నాయక్‌ని ఎంచుకొన్నారు. బుధవారం ఇద్దరిపై ఫొటోషూట్ నిర్వహించారని తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. 'అశోకవనంలో అర్జున కల్యాణం' సినిమాతో అలరించింది రితికి. ఆ తర్వాత ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. ఇటీవల మొదలైన వరుణ్ తేజ్ 15 చిత్రంలో కథానాయికగా తీసుకున్నారు. ఈ చిత్రానిక 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఆ సినిమా మొదలైందో లేదో.. మరో ఛాన్స్ కొట్టేసింది రితికా నాయక్.    గోపీచంద్ 33వ సినిమా ఇది. సంకల్ప్ దర్శకత్వంలో చారిత్రక నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కనుందని తెలిసింది. 7వ శతాబ్దంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. విజువల్స్, మేకింగ్ విషయంలో సంకల్ప్ ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇతర  విషయాలు తెలియాల్సి ఉంది.





## బాలయ్య సినిమాకి చిరంజీవితో ప్రమోషన్స్.. ఇదెక్కడి ట్విస్ట్..!

90లలో స్టార్ హీరోలుగా చిరంజీవి, బాలకృష్ణ,నాగార్జున, వెంకటేష్ ఉన్నారు. వారి సినిమాలకి ప్రేక్షకులలో మంచి ఆదరణ ఉండేవి. ముఖ్యంగా మాస్ ఆడియన్స్‌ని చిరు, బాలకృష్ణ ఎక్కువగా అలరించేవారు. సంక్రాంతి సమయంలో ఈ ఇద్దరి హీరోల పోటీ మాములుగా ఉండేది కాదు.అప్పుడు మొదలైన ఈ వార్ 2023 సంక్రాంతికి వీరనరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య వరకు కొనసాగింది. మధ్యలో ఈ ఇద్దరు హీరోలు మధ్య చిన్న చిన్న మనస్పర్థలు వచ్చిన కూడా వ్యక్తిగతంగా వారిద్దరి మధ్య ఇప్పటికీ మంచి రిలేషన్స్ ఉన్నాయి. అయితే అప్పట్లో ఇద్దరి మధ్య పోటీ పీక్స్‌లో ఉన్నా కూడా బాలకృష్ణ సినిమాని చిరంజీవి ప్రచారం చేయడం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురిచేసింది బాలకృష్ణ కెరీర్‌లో అద్భుత కళాఖండంగా నిలిచిన చిత్రం ఆదిత్య 369.. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో రూపొందిన ఈ చిత్రం అప్పటి ప్రేక్షకులకి సరికొత్త అనుభూతిని పంచింది. అయితే ఈ సినిమా సమయంలో నిర్మాతలు కాస్త అయోమయానికి గురయ్యారట. సినిమాలో కృష్ణకుమార్ పాత్ర ఎవరు పోషించినా ఫర్వాలేదు గానీ శ్రీకృష్ణదేవరాయలుగా బాలయ్య ఒప్పుకోకపోతే ఆపేయాలని నిర్మాతలు అనుకున్నారట. శ్రీకృష్ణదేవరాయలు పాత్రకు యన్టీఆర్ నటవారసుడైన బాలకృష్ణ మాత్రమే న్యాయం చేయగలరని అందరూ భావించి బాలయ్యని అడగ్గానే ఆయన మరోమాట లేకుండా సినిమాను అంగీకరించారు. సినిమా తెరకెక్కి సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ సినిమాకి వచ్చిన క్రేజ్‌ని మరింత పెంచేందుకు గాను మెగాస్టార్ చిరంజీవితో ప్రమోషన్ చేస్తే బాగుంటుందనుకుని నిర్మాతలు భావించారు. ఈ క్రమంలో చిరంజీవిని కలిసి విషయం చెప్పగా సరే అన్నారు. ' ఈ సినిమా తెలుగువారికే గర్వకారణం. అందరూ చూసి ఆనందించండి' అంటూ చిరంజీవి ఇచ్చిన పిలుపు సినిమాకు కనకక వర్షం కురిసింది. ఇక ఈ విషయాన్ని అయితే ఇద్దరు హీరోల ఫ్యాన్స్ చాలా గొప్పగా చెప్పుకునే వారు. 34 ఏళ్ళ క్రితం తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసిన 'ఆదిత్య 369' సినిమా ఏప్రిల్ 4వ తేదీన రీ రిలీజ్ అవుతోంది. ఈ సినిమాని ఇప్పటి సాంకేతిక హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా ముస్తాబు చేసి ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ చేస్తున్నారు.